సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 12 మే 2024
పేజీలు : 10

## ఉద్యమకారులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మే 11) : తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్య మకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలు స్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్య మకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రంగారెడ్డిని ఉద్యమకారులు కలిశారు. తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రంగారెడ్డికి అందజేశారు. మిగతా 4లో

# కాంగ్రెస్, ఎంఐఎంను తరిమే శక్తి బీజేపీకే ఉంది

- కాశ్మీర్ ఎప్పటికి భారత్‌లో అంతర్భాగమే
- చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించండి
- వికారాబాద్ ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా
- మరోసారి అవకాశం ఇవ్వండి...మరింత అభివృద్ధి చేస్తా : 
- బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే11): కాంగ్రెస్,ఎంఐఎంలను తరిమే శక్తి బీజేపీకే ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎపి కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన వికారాబాద్ జన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు విచ్చేసిన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ..... అయోధ్య రామమందిరం విషయంలో 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ నాన్చుతూ ఏమీ చేయలేక పోయిం దని విమర్శించారు. కానీ ప్రధాని మోడీ మాత్రం రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ మందిరం నిర్మించారని హర్షం వ్యక్తంచేశారు. కనీసం ప్రాణ ప్రతిష్ట సమయంలోనూ కాంగ్రెస్ నేతలు పాల్గొన లేదని ఆయన గుర్తుచేశారు. మజ్లిస్ ఓటు బ్యాంకుకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. బీజేపీ మాత్రం ఓటు బ్యాంకు కోసం ఎన్నడూ భయపడలేదని స్పష్టంచేశారు. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. మరో వైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని దుయ్యబట్టారు. కాంగ్రెస్, మజ్లిస్ ను రాష్ట్రం నుంచి తరిమే శక్తి బీఆర్ఎస్ కు లేదని, కేవలం బీజేపీ కే ఉందని చెప్పారు. మిగతా 3లో

## ప్రచారంలో జోరుగా కాంగ్రెస్ పార్టీ

- పాలమూరు తో పాటు తెలంగాణ కుటుంబాలు కాంగ్రెస్ కుటుంబమే..
- బడంగ్‌పేట్, మీర్‌పేట్, జిల్లెలగూడలో కార్నర్ మీటింగ్ రోడ్ షో
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 11): చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మద్దతుగా ఎన్నికల ప్రచారం భాగంగా బడంగ్పేట్, మీర్పేట్ జిల్లెలగూడలో కార్నర్ మీటింగ్ రోడ్ షో జోరుగా సాగింది. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, కార్పొరేషన్ మేయర్ పలువురు నాయకులు కార్నర్ మీటింగ్ రోడ్ షో లో పాల్గొన్నారు, అనంతరం కొండల్ రెడ్డి మాట్లాడుతూ.... మిగతా 2లో




## కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకు మైనార్టీల మద్దతు

-మైనార్టీలంతా కేసీఆర్ వెంటే -మండల మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ గని



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 11) ః బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకు మైనార్టీల మద్దతు ఉంటుందని చేవెళ్ల మండల మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ గని అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బర్కల రాంరెడ్డి ఫాంహౌస్‌లో మైనార్టీల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ అభివృద్ధిపై ఓట్లు అడుగుతున్నారన్నారు. కేసీఆర్‌సంక్షేమాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. మైనార్టీలకు షాదీముబారక్, ప్రత్యేక గుర్తింపు కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. లీడర్లు మాత్రమే పార్టీని వీడరని కార్యకర్తలు, ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఐదు లక్షల మైనార్టీ ఓట్లు ఉన్నాయని, నాలుగు లక్షల మైనార్టీ ఓట్లు బీఆర్ఎస్‌కే వేస్తామన్నారు. మైనార్టీలంతా కేసీఆర్ వెంటే ఉన్నారని, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈసమావేశంలో మైనార్టీ నాయకులు జాఫర్, ఆరిఫ్ ఇనాయత్, విక్రముద్దీన్, మోదీన్ తదితరులు ఉన్నారు.

## భారతదేశ సంపదనను బీజేపీ పెద్దలు

# ఆదాని, అంబానీలకు దోచి పెడుతున్నారు

- తమ స్వార్థం కోసం రాజ్యాంగాన్ని మార్చడానికి బీజేపీ కుట్ర పన్నుతుంది
- బీజేపీ పదేళ్ల పాలనలో ధనవంతులే అధిక ధనవంతులు అవుతున్నారు
- దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుంది
- తాండూరు సభలో గర్జించిన ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (మే 11)ః భారత దేశ సంపదనను బీజేపీ పార్టీ పెద్దలు ఆదాని,అంబానిలకు దోచి పెడుతూ దేశాన్ని అధోగతి పాలు చేస్తున్నారని,కాంగ్రెస్ పార్టీకి చెందిన జాతీయ స్థాయి నాయకురాలు ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాడు వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో జనజాతర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ పార్టీపై మండిపడ్డారు. మిగతా 3లో

# కరపత్రాలతో డోర్ టు డోర్ ప్రచారం

★ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం కోసం ఇంటింటి ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 11): 13వ తారీన జరిగే ఎలక్షన్ లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈనెల 13వ తేదీ సోమవారం జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గుర్రం గూడ నాదర్గుల్ మల్లాపూర్ వివిధ గ్రామాలలో కరపత్రాలు ఇచ్చుకుంటూ ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న మోసపూరితమైనటువంటి వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేయడం తెలంగాణ మాదిగ ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీని భారత రాష్ట్ర సమితిని చిత్తుచిత్తుగా ఓడించాలని వారు కోరారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలను మాదిగలు మాదిగ ఉపకులాలను బీసీలను కోరుతున్నామని మాదిగల ద్రోహిగా మారిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. పార్లమెంటు స్థానాలలో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వకపోవడం చాలా అవమానకరమని మాదిగలు గుర్తించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. అక్కడ రేవంత్ రెడ్డిని మాదిగలను మోసం చేస్తే బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ బి ఆర్ఎస్ వీళ్ళ బండారాలు బయటపెట్టి మాదిగలకు చేస్తున్న అన్యాయాన్ని ఎండగడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బి ఆర్ఎస్ ను భూస్థాపితం చేస్తామని హెస్తరిస్తున్నామని బోర్ర రవి మాదిగ ఆదిలాభ్రముష్ పుట్టగల రాము, చింతల చిన్న అడ్డాకుల సురేష్, నరసింహ మాదిగలు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నా పై చేసిన భూ ఆరోపణ అవాస్తవం : బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్





ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 11): కాంగ్రెస్ ప్రభుత్వం నా పై చేసిన భూ ఆరోపణ అవాస్తవమని భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్ ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్ మండలం సమీపంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఆరోపణ అవాస్తవమని అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంపై బిజెపి పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని భయంతో మచ్చలేని అభ్యర్థిపై తప్పుడు ఆరోపణ సరికాదని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కబ్జాపై సమగ్ర విచారణ జరిపించి అన్యాక్రాంతం అయినట్టు నిరూపిస్తే ఎంతటికైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయలేక మతిభ్రమించి బిజెపిపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి తో పాటు దేశంలో బిజెపి ప్రభుత్వం దేశంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థికి రాజకీయ, కుల మతాలకు అతీతంగా బ్రహ్మ రథం పట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నోముల దయానంద్ గౌడ్, కొత్త అశోక్ గౌడ్, పి నరసింహారెడ్డి, కొప్పు భాష, ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ, బూడిద నర్సింహారెడ్డి, దండెం శ్రీశైలం, నారాయణ యాదవ్, యాదగిరి రెడ్డి, దన్నే భాషయ్య లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి

## చేవెళ్ల గడ్డమీద బిజెపి పార్టీ జెండా ఎగరవేయడానికి నిరంతరం కృషి చేస్తా : ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి



శంకరపల్లి మేజర్ న్యూస్( మే 11) ప్రధానమంత్రి మోడీ విధానాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరానని ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం రోజున బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృఎద్ధి కోసం ఎంతో కృాఎషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి దీటైన ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బిజెపి అభ్యర్థి గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను టిఆర్ఎస్ పార్టీలో ఎంతో కృాఎషి చేశానని, కొందరు వ్యక్తులు అదే పార్టీలో ఉంటూ వేరే పార్టీకి అనుగుణం చేయడం నచ్చకనే బిజెపి పార్టీలో చేరానని తెలిపారు. బిజెపి జిల్లా నాయకులు ప్రతాపరెడ్డి, ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి తమ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని అన్నారు. మండలంలో పార్టీ అభివృఎద్ధికి కృాఎషి చేయాలని కోరారు. మున్సిపల్ పార్టీ ఇంచార్జ వాసుదేవ్ మాట్లాడుతూ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి బిజెపి పార్టీలో రావడం పార్టీకి మరింత బలం వచ్చిందని అన్నారు. తనతో తాను కూడా టిఆర్ఎస్ పార్టీలో ఎంతోకాలం కలిసి పనిచేశానని, గోవర్ధన్ రెడ్డి నమ్మిన పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఉంటాడని అన్నారు. ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి తో పాటు 300 మంది బిజెపి పార్టీలో చేరడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దండు రామ్మోహన్, దండు సంతోష్, శేఖర్ రెడ్డి, భరత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సురేష్, వీరేందర్, గోవింద్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శంభా రెడ్డి, బయన్న, రామ్ రెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో జోరుగా కాంగ్రెస్ పార్టీ



మొదటిపేజీ తరువాయి...

10 ఏళ్లలో బిజెపి, బిఆర్ఎస్ చేసింది ఏం లేదని మోదీ ప్రతి కుటుంబానికి 15 లక్షలు బ్యాంకు ఖాతాలో ఇస్తానని మోసం చేశారన్నారు. ఒక్కసంవత్సరానికి 2000 ఉద్యోగాలు ఇస్తానన్నాడు ఇవ్వలేదునీ ప్రజలు ఒకటి గుర్తిం చాలి అని పేర్కొన్నారు. బి ఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు చేసింది ఏం లేదని కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ అని దళిత బంధువు అని చెప్పి మోసం చేయడం తప్ప ఏ దళితులకు ఏ హామీలు ఎవరికీ ఏం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఇప్పుడు చూసుకున్నట్లయితే కాంగ్రెస్ చేపట్టిన పథకాలు లో 100 రోజులు అన్ని పథకాలు విడుదల చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి కుటుంబానికి 200 యూనిట్ ఉచిత విద్యుత్ మహిళలకు మహాలక్ష్మి రైతు భరోసా వికాసం హామీలను, ఇస్తున్నామన్నారు. మొన్న జరిగిన తుక్కుగూడ తెలంగాణ జన జాతర సభలో 5 నయ పథకాలు ప్రజలు గుర్తించాలి, తెలంగాణలో 14 ఎంపీ స్థానాలు రాహుల్ గాంధీ కి బహుమతిగా ఇవ్వాలి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ... ప్రజా పార్టీ కాంగ్రెస్ పార్టీ ,ఇందిరమ్మ పాలన రావాలంటే పార్లమెంట్ అభ్యర్థిగడ్డం రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.బి ఆర్ఎస్ బిజెపి రెండు పార్టీలు తోడు దొంగలేని ప్రజలను మోసం చేయడంలో ఆ పార్టీలే మిన్న అన్నారు. మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీకీ ఓటు వేస్తే ఇప్పుడున్న రిజర్వేషన్లను మూసివేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజానీక పార్టీ బడుగు బలహీన వర్గాల్లో రిజర్వేషన్ల మహిళలు ప్రతి కుల వ్యవస్థలు ముందుకొస్తాయన్నారు. తెలంగాణ సంప్రదాయాలతో కళాకారులు కార్పొరేషన్ కార్పొరేటర్లు ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీర్పేట్ జిల్లెలగూడలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలకు ప్రజలకు ఓటర్ల చిట్టీలు కానీ ఎదైన పంపకంలోగాని ఇవ్వడంలో మొహమాటపడుతున్నరని పలువురు అనుకుంటున్నారు. అందుకనే కాంగ్రెస్ నాయకుల వలనే ఇతర పార్టీలోకి పలువురు నాయకులు కార్యకర్తలు వెళ్తున్నారని చెప్పుకుంటున్నారు. ఇప్పుడన్న స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండాలని పలువురు అనుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఎలిమినేటి అమరేందర్ రెడ్డి, బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,బండారి మనోహర్ , పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, జంగయ్య, వివిధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలు మీర్పేట్ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి , జడ్పీ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి , కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 16,17 డివిజన్‌లోని బస్తీలలో బిజెపి గెలుపు కోసం కోలన్ శంకర్ రెడ్డి పాదయాత్ర

- శ్రీరాముని జన్మస్థలంలో 550 సం..రాల సమస్య తీర్చిన మోడీ
- కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించండి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 11): రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి బిజెపి గెలుపు కోసం వివిధ కాలనీలో పాదయాత్ర కొనసాగించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని 16,17 వ డివిజన్లోని నున్న పలు కాలనీలలో పాదయాత్ర ముమ్మారంగా కొనసాగించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డినీ గెలిపించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బహుమానంగా ఇవ్వాలన్నారు. కరోనా సమయంలో విరుగుడు వ్యాక్సిన్లు ఇచ్చి ప్రజల ప్రాణాలు కాపాడారు. 550సం.. రాల సమస్యను శ్రీరాముడు పుట్టిన స్థలంలో స్వామి గుడి కట్టించారు. దేశాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తున్నారు. యావత్ దేశ ప్రజలకు నరేంద్ర మోడీ భరోసాగా నిలబడేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ప్రభాకర్ రెడ్డి, పెద్దింటి సుధాకర్,నరేష్, రవికుమార్, రామిడి శేఖర్ రెడ్డి, జోరాల వెంకటేష్, లక్ష్మారెడ్డి, అర్జున్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ క్యాంప్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 11):ప్రతిభావంతులైన పేద పిల్లలకు కబడ్డీ, వాలీబాల్ క్రీడలలో నైపున్యాల చేత శిక్షణ ఇచ్చి వారికి ప్రేరణ కలిగించే శిక్షణ తరగతులను రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వినోబా నగర్ లో గల సాధన కుటీర్ లో జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఏడవ తరగతి విద్యార్థులను ప్రతి పాఠశాల నుండి ఇద్దరు చొప్పున 450 మంది విద్యార్థులలో ఎంపిక చేసి అందులో నుండి ప్రతిభావంతులైన 150 మందికి శిక్షణ ఇవ్వడానికి మొదటి మూడు రోజులు ప్రిపరేషన్ క్యాంప్ నిర్వహించి అనంతరం 20 రోజులు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. సంవత్సరం మొత్తం మీద 60 రోజులు క్యాంపులో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇక్కడికి వచ్చిన విద్యార్థులకు భోజనం, బట్టలు, షూస్, శిక్షణ సామాగ్రి మొత్తం విద్యార్థులకు ఉచితంగా అందించడం జరుగుతుందని జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సదా వెంకట్ రెడ్డి తెలిపారు.

# భారతదేశ సంపదనను బీజేపీ పెద్దలు
# ఆదాని, అంబానీలకు దోచి పెడుతున్నారు



సభకు హాజరైన పార్టీ శ్రేణులు

**మొదటిపేజీ తరువాయి...** తమ స్వార్థం కోసం రాజ్యాంగాన్ని మార్చడానికి బీజేపీ పెద్దలు కుట్ర పన్నుతున్నారని, ఆ కుట్రలను పన్నగం చేస్తామని ఆమె అన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో దేశంలో పరిస్థితి అస్తవ్యస్తంగా తయారయ్యింది అని, ధనవంతులే అధిక ధనవంతులు అవుతున్నారని,నిరుద్యోగం విలయతాం డవం చేస్తుందని ఆమె అన్నారు. బీజేపీ కి ఎలాంటి అవకాశం ఇచ్చిన పరిస్థితి గోరంగా అవుతుందని ఆమె అన్నారు. ప్రధాన మోదీ తమ మిత్రుల కోసం పదహారు లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసారని అదే పేదల కోసం యబ్బై వేలు కూడా చేయడం లేదని ఆమె మండిపడ్డారు.దేశ ప్రజల మధ్యల చిచ్చు పెట్టి లబ్ది పొందాలని బీజేపీ చుస్తున్నదని ఆమె అన్నారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాలలో పరిస్థితి అయోమయంగా ఉన్నదని అన్నారు.దేశ సంపద కొందరి చేతుల్లోకి వెళ్లిందని,అందులో మీడియా సంస్థలు కూడా ఉన్నాయని అందుకుగాను ఎవరు బీజేపీ అవినీతిని బయట పెట్టడం లేదని ప్రియాంక గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఆరాట పడుతున్నదని ఆమె పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుండగా,బీజేపీ మతాల పేరిట ప్రజలను విడదీస్తున్నదని ఆమె అన్నారు. ప్రధాని మోదీ రాబోయే ఇరవై ఐదు ఏళ్ల గురించి చెప్తుంటారని,ఇప్పుడు జరుగుతున్న ప్రజల జీవన విధానాలను పట్టించుకోవడం లేదని అన్నారు.పెద్దపెద్ద సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో పరిస్థితి గోరంగా ఉన్నదని ఆమె వెల్లడించారు. ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు.తెలంగాణ రాష్ట్రం ఎంతో మంచి రాష్ట్రమని ఆమె కొనియాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల పట్ల మండిపడ్డారు. రాష్ట్రంలో అత్యధిక ఎంపీ సీట్లను గెలుపొందనున్నట్లు ఆయన వెల్లడించారు. చేవెళ్ల ప్రాణయిత, పాలమూరు,రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు అనుమతి ఇవ్వక కృష్ణ జలాలు రాలేకపోయాయని,ఇందుకు బీజేపీ ప్రభుత్వమే కారణమని ఆయన మండిపడ్డారు. ప్రజా సామ్యాన్ని, రాజ్యాంగాన్ని కపాడుకుందామని సీఎం పేర్కొన్నారు. బీజేపీ ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు మోసం చేశాడని ఆయన అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలోనే నాలుగు నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే లు గెలుపొందారని ఇందులు రాష్ట్రంలో కీలక పదవులైన ముఖ్యమంత్రి, స్పీకర్ పదవులు వికారాబాద్ జిల్లాకు దక్కడం సంతోషకారమని ఆయన అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేద్దాం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజీత్ రెడ్డి అత్యధిక మెజారిటీ తో గెలిపించు కుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజీత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటమి భయం ఇప్పుడే పుట్టుకున్నదని,ఆయన ఓడిపోవడం ఖాయం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తోనే పేద ప్రజలకు మేలు జరుగుతున్నదని రంజీత్ రెడ్డి వెల్లడించారు. తన గెలుపు ఖాయం అని,మెజారిటీ సాధించే బాధ్యత అందరిపై ఉన్నదని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీప దాస్ మున్సిబ్ తోపాటు ఎమ్మెల్యేలు:మనోహర్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,నేతలు: మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,మురళీకృష్ణ గౌడ్,డాక్టర్ సంపత్,రవిగౌడ్,సురేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పురుషోత్తం రావు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్, ఎంఐఎంను తరిమే శక్తి బీజేపీకే ఉంది



వికారాబాద్ బీజేపీ సభలో అమిత్ షాకు బహుమతి అందజేస్తున్న బీజేపీ నాయకులు



కొండాను సన్మానిస్తున్న అమిత్ షా

**మొదటిపేజీ తరువాయి...** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డాగా మారిందని ఫైర్ అయ్యారు.సర్జికల్ స్ట్రైక్స్ గురించి రేవంత్ రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని ఆయన మండి పడ్డారు. సర్జికల్ స్ట్రైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదన్నారు. సర్జికల్ స్ట్రైక్ ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదులను ఏరిపారేశామని స్పష్టంచేశారు.పాక్ ఆక్రమిత ప్రాంతం భారత్ ఆధీనంలోనే ఉంటుందని, బీజేపీ ఉన్నంత వరకు పీఓకే ను పాకిస్తాన్ వశం కాకుండా చూస్తుందని తెలిపారు. కాశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగం గానే ఉంటుందన్నారు.తెలంగాణ ప్రజలకు కశ్మీర్ తో పని ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం ప్రాణ త్యాగానికి సిద్ద పడుతార ని చెప్పారు. దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉగ్ర వాదులను కాపాడుతూ వచ్చిందని ఆరోపించారు. ప్రధాని మోడీపై ఒక్క అవినీతి మరక లేదని, మోడీ కావాలో.. రాహుల్ గాంధీ కావాలో తేల్చుకోవాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఎలాంటి మచ్చ లేని నాయకుడు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

**మరోసారి అవకాశం ఇవ్వండి... మరింత అభివృద్ది చేస్తా**
**:బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

చేవెళ్ల పార్లమెంట్ ప్రాంత ప్రజలు తనకు మరోసారి అవకాశం కల్పిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ అటు చైనా, పాకిస్తాన్ ఉగ్రవాదుల నుండి దేశాన్ని కాపాడుతున్నాడని.. ఇటు పేదలకు ఉచిత బియ్యం ఇచ్చి పేదలను కాపాడుతున్నాడని అన్నారు. ప్రధాని ఆస్తులు, అంతస్తులు కోసం కాకుండా దేశ ప్రజల అభ్యున్నతికి ఎంతో శ్రమిస్తున్నాడని గుర్తు చేశారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో లక్షల కోట్ల రూపాయలు కుంభకోణం చేశారని ఆరోపించారు.ఈ ప్రభుత్వం అలా చేస్తే కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా దివాలా తీసిందని ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయంటే అది కేవలం సెంట్రల్ ఫండ్ పున్యమే అని అన్నారు. రైతులకు మద్దతు ధరతో పాటు, గ్రామ పంచాయతీలకు నెల నెల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు.కావున ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసే పార్టీ బీజేపీనీ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుల్బర్గా ఎంపి డాక్టర్ మహేష్ జాద వ్, ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి, మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షులు కె.మాధవ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కేఎస్ రత్నం, నాయకులు బి. జనార్దన్ రెడ్డి, కరణం ప్రహ్లాద్ రావు, నవీన్ కుమార్,టి.సదానంద్ రెడ్డి, యు. రమేష్ కుమార్,వడ్ల నందు, తదితరులు పాల్గొన్నారు.



# ఈవిఎంల పంపిణీ సక్రమంగా
## జరిగేలా చర్యలు తీసుకోవాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- మేరినాట్ స్కూల్‌లో ఈవిఎం పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



వికారాబాద్ మేరినాట్ స్కూల్‌లో ఈవిఎం పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే11)ఃపార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రములో శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు.వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మెరినాట్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆయన అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ట్రైని కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల జరిగే ముందు ఈవీఎంల పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, 12తేది న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు సెక్టర్ వారిగా సంబంధించిన పోలింగ్ స్టేషన్ లకు ఈ.వి.ఎం లను జాబితా ప్రకారంగా ఈ.వి.ఎంలు సీరియల్ నెంబర్‌గా అందచేయాలని తెలిపారు. ఈవిఏంల డిట్రీబ్యూషన్‌కు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మైక్ లు,కూలర్స్, త్రాగు నీరు, పోలింగ్ అధికారులకు కావాల్సిన క్వాలిటీ భోజనాలు,టీ సౌకర్యంలలో ఏటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మినారాయణ, కాంట్రాక్టర్ రమణ,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుతాఘాతంతో మూగ జీవులు మృతి



యాలాల మేజర్ న్యూస్ (మే 11)ః మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామనికి చెందిన జనడ్ల నర్సిములుకు చెందిన ఒక ఎద్దు, ఒక ఆవు విద్యుత్ ఘాతంతో మృతి చెందాయి. నీటి కులాయి దగ్గర నీళ్లు తాగుతుండగా ట్రాన్స్ఫారం చుట్టూ కంచె లేకపోవడంతో విద్యుత్ వైర్లుకు ఆర్తు రావడంతో మృతి చెందినట్లు తెలిపారు. సంబంధిత అధికా రులు విద్యుత్ ట్రాన్స్ఫారం చుట్టూ కంచ ఏర్పాటు చేయకుండా వదలేయడంతో ఈ ఘటన జరిగినట్లు బాధితులు తెలిపారు. చనిపోయిన వాటి విలువ సుమారు రూ.90వేల వరకు ఉంటుందని, పాడి సంపదే ఆదారంగా చేసుకుని జీవనం కొనసాగిస్తున్న తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

# రంజిత్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం

## - మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచెన్నగారి లక్ష్మారెడ్డి - కందుకూరులో భారీ ర్యాలీ



కందుకూరు,మేజర్ న్యూస్ (మే 11): చేవేళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని మాజీ ఎమ్మేల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి ప్రచార కమిటీ సభ్యులు సరికొండ మల్లేష్ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి 1000 మందిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ...సమయం ఆసన్న మైనదని చేవేళ్లలో రంజిత్‌రెడ్డిని గెలిపించుకుని కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యమన్నారు. నాయకులు, కార్యకర్తలు పోలింగ్ రోజున చేతి గుర్తుకు ఓటు వేసే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలోగ్రామ అధ్యక్షుడు గాదే కుమార్, మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, సీనియర్ నాయకులు సురసాని జైపాల్‌రెడ్డి, సురసాని వీరారెడ్డి, బొమ్మకూరు ప్రశాంత్ కుమార్, ఎగ్గిడి జగదీష్, గుండ్ర సుధాకర్‌రెడ్డి, ఎగ్గిడి కృష్ణ, సురసాని రామ్‌రెడ్డి, సౌడపు వెంకటేష్ గౌడ్, నవీన్ కుమార్, సురసాని ప్రతాప్‌రెడ్డి, దేశం వెంట్రామ్‌రెడ్డి, ఎడ్ల నర్సింహ, విష్ణు, పాముల కృష్ణ, ఎడ్ల కృష్ణ, కందడి శ్రీశైలం, అనిల్, మంగలి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

## -అభివృద్దే నినాదంగా ఐదేళ్లు ఎంపీగా సేవలు అందించిన రంజిత్‌రెడ్డి -చేవెళ్ల పార్లమెంట్‌లో బలంగా కాంగ్రెస్ -కాసుల రాముగౌడ్

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 11) : చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ యువనాయకులు కాసుల రాముగౌడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నా దృఢ సంకల్పంతో రంజిత్‌రెడ్డి ఉన్నారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి నినాదంగా ఐదేళ్ల ఎంపీగా సేవలు అందించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటిల పథకాల్లో నాలుగు పథకాలు అమలు చేశారని, గ్యారంటి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. చేవెళ్ల పార్లమెంట్‌పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందని, రంజిత్‌రెడ్డికి ఇతర పార్టీల నుంచి పోటీ లేదన్నారు. మరోసారి లక్షకు పైగా మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అభివృద్దిని ప్రోత్సహిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని, మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి సత్తా చాటుతుందన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల సంక్షేమం కోసం పెద్దపీట వేసిందన్నారు. ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణంప్రారంభించడంతో పెద్ద ఎత్తున్న రాష్ట్రంలోని మహిళలు సౌకర్యాన్ని ఉపయోగించుకుని, పెద్ద ఎత్తున్న ఆనందపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి స్పష్టంగా కనబడుతుందన్నారు.



# భారీ మెజార్టీతో కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించుకుంటాం





శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 11) : చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసానీ జ్ఞానేశ్వని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని శంషాబాద్ మున్సిపలిటి చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి కౌన్సిలర్లు మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు... తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ఆద్వర్యంలోనే అభివద్ధి జరిగిందని గత మూడు నెలల కాంగ్రేస్ పాలనలో ప్రజలు తెలుసుకున్నారు, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలు కాలేదు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీలకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. గత మూడు రోజులుగా శంషాబాద్ బీఆర్ఎస్ పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలపై మాట్లాడుతు... ఎవరో కొందరు స్వలాభాపేక్షతో బీఆర్ఎస్ పార్టీన ఇవీడినారో వారికి ప్రజలు తగిన బుద్ధి చెపుతారన్నారు. కొందరు వ్యక్తులు పోయినంత మాత్రానా బీఆర్ఎస్‌కి ఎమీ ఒరిగేదిలేదన్నారు. రెట్టింపు ఉత్సాహంతో బీఆర్ఎస్ కార్యకర్తలు పనిచేస్తున్నారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరిస్తు చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం కృషి చేస్తున్నారన్నారు. అందరి సమన్వయంతో భారీ మెజార్టీతో కాసాని జ్ఞనేశ్వర్‌ని చేవెళ్ల పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ సుష్మమహేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ బండి గోపాల్ యాదవ్, సీనియర్ నాయకులు గణేశ్ గుప్త, కౌన్సిలర్లు చెన్నం అశోక్, మేకల వెంకటేశ్, ఆయుల్ కుమార్, అజయ్, నాయకులు బుచ్చిరెడ్డి, మహేందర్‌రెడ్డి, కొనమొల శ్రీను, ప్రసాద్ తదితర బీఆర్శ్రీస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తకు నివాళులర్పించిన బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 11):

కాంగ్రెస్ కార్యకర్త సౌట మల్లేష్ ( 40) జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ వెంట్రామ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, సరికొండ మల్లేష్‌లు నివాళులర్పించారు. మండల పరిధిలోని సాయిరెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొంగల్ల సౌట మల్లేష్ ఈ నెల 9 న ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి పడి తీవ్రంగా గాయపడగా మెరుగైన చికిత్సకోసం నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. శనివారం జడ్పీటీసీ కాంగ్రెస్ నాయకులు సందర్శించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 10 వేల ఆర్థిక సహాయం అందించారు.

# అభివృద్ధి కోసం మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరాము



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 11) : కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో అభివృద్ధిని చూసి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరామని శంషాబాద్ మున్సిపాలిలోని ఆరుగురు కౌన్సిలర్లు అన్నారు. పత్రికా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు అమృతాసుధాకర్ రెడ్డి, బండి భాగ్యలక్ష్మీశ్రీకాంత్ యాదవ్, మస్రత్‌జాతాజ్‌బాబా, శ్రీకాంత్ యాదవ్, శ్రవంతిశ్రీకాంత్ రెడ్డి, భద్రునాయక్‌లు పత్రికా సమావేశంలో మాట్లాడుతు... మేము ఎలాంటి స్వార్ధ ప్రయోజనాలకు ఆశపడి కాంగ్రెస్ పార్టీలో చేరలేదు కేవలం అభివద్ధికి ఆకర్శితులై చేరామని అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాంపై గెలిచిన కౌన్సిలర్లకు గుర్తింపు లేదు వారి వార్డులో నిధుల కేటాయింపులో వివక్షత చేపుఉతండడం మాకు ఒకింత బాధ కలగడంతో మనస్తాపం చెంది మాత్రమే బయటికి రావాల్సి వచ్చిందని వారు అన్నారు. మాపై తల్లిలాంటి పార్టీని మోసంచేసి వెళ్లినాయని అంటున్న వారిని అడుగుతున్నాం మీరు లాగే పార్టీలు మారి రాలేదా ? మీరు చేసే మంచి మేము చేస్తే చెడులా కనబడుతుందా అని ప్రశ్నించారు. మాపై ఆరోపణలు చేసేముందు మీరు ఒకసారి ఆలోచించుకోవాలని అన్నారు. ఏదిఎమైనా చేవెళ్ల పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజీంత్‌రెడ్డి భరీ మెజార్టీతో గెలుపొందుతున్నారు. అందుకు శంషాబాద్ మున్సిపల్ పరిధి నుండి భారీగా ఓట్లు వేయబోతున్నారు ప్రజలు రంజీత్‌రెడ్డి గెలుపు కోసం కష్టపడుతాం శంషాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తామని ఈసందర్భంగా అన్నారు.

# సంక్షేమాన్ని మరిచిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

## జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 11): గత పదేళ్లలో బీజేపీ, బీర్ఎస్ ప్రభుత్వాలు సంక్షేమాన్ని విస్మరించాయని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరిరోజు కావడంతో శనివారం మండలంలోని కొత్తగూడ, పెరుగుఊడ, జైత్వారం, బాచుపల్లి తదితర గ్రామాలలో ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా డిసీసీ ప్రధానకార్యదర్శి బొక్క భూపాల్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సబావత్ కృష్ణనాయక్,నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ప్రచారం, ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అరాచక బీఆర్ఎస్ పాలనను అంతమెందిచామని, మిగిలింది దేశంలో మోసపూరిత బీజేపీని పాలనను దించడమే మిగిలిందని అన్నారు. దేశంలో సంపదపెంచి పేద ప్రజలకు పంచె కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని ఓటర్లను కోరార. చేవేళ్ల ప్రాంత అభివృద్ధికి నిరంతరం పరితపించే రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు బొక్క సంజీవరెడ్డి, శేఖర్ గౌడ్, శంకర్‌గౌడ్, దామోదర్‌రెడ్డి, ఎండి ఖదీర్, బోజిరెడిడ, కృష్ణ, దేవేందర్‌రెడ్డి, శంకరయ్య యాదవ్, బాచుపల్లి అధ్యక్షుడు చెవులపల్లి కృష్ణ, ఆరోగ్యరెడ్డి, రాజశేఖర్, కత్తుల వెంకటేష్, యుగేందర్‌రెడ్డి, బాల మల్లేష్, నవీన్ గౌడ్, హరీష్ గౌడ్, జాంహగీర్, బాల్‌రాజ్, శ్రీనివాస్, సుధాకర్, మహేందర్, జైపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, ఒర్సు శంకర్, తిరుపతిరెడ్డి, బాల్‌రెడ్డి, అంజయ్య మానస, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు అండగా ఉంటాం

***మొదటిపేజీ తరువాయి...*** ఉద్యమకారులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని నమ్ముతున్నామని, పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, అమరుల కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. మరికొంత మంది ఉద్యమంలో ఆస్తులు నష్టపోయారని, అనేక రకాల కేసుల్లో ఇరుక్కుపోయారన్నారు. గత కెసిఆర్ పాలనలో ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం జరగకపోగా, వారిని తొక్కేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ, వారి సమస్యలను మ్యానిఫెస్టోలో పొందుపరిచిందని, ప్రాధాన్య క్రమంలో ఒక్కో హామీని నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, ఉద్యమకారులు బర్ల జగదీశ్, నక్క జంగయ్య గౌడ్, అందెకర్ బాబూలాల్, పండు నాయక్ పాల్గొన్నారు.

# అమిత్ షా బహిరంగ సభ విజయవంతం

- సభ విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు
- మీడియా సమావేశంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 11)ః కేంద్ర మంత్రి అమిత్ షా బహిరంగ సభ విజయవంతం అయ్యిందని బీజేపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోకి ఎస్.ఏ.పి కళాశాల గ్రౌడ్‌లో జరిగిన సభ అనంతరం బీజేపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తోపాటు ఆ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఆయన ఎన్ని కుట్రలు చేసినా చేవెళ్ల ప్రజలంతా కులమతాలకు అతీతంగా తనకి మద్దతుగా నిలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. తన పేరిట 10 మంది అభ్యర్థులను నిలబెట్టి ప్రజలను అయోమయానికి గురి చేయాలని చూస్తున్నాడు. రంజిత్ రెడ్డి కుట్రలను చేవెళ్ల ప్రజలు సమర్థవంతంగా తిప్పికొడతారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో 12 సీట్లలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని ఆయన అన్నారు. మే 13న ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి ఈవీఎం మిషన్ పై 2వ స్థానంలో ఉన్న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జి మల్లారెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, వడ్ల నందు పలువురు బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 13న వేలిపై సిరా చుక్కను చూపి ఉచిత వైద్యం పొందండి

- మైత్రి హాస్పిటల్ చైర్మెన్ డా.కె.శ్రవణ్ కుమార్



వికారాబాద్,మేజర్‌న్యూస్(మే11)ఃమన దేశ భవిష్యత్తును మనమే నిర్మాణం చేసుకునే అవకాశం ఓటు హక్కు ద్వారా మనకు ఉంటుందని వికారాబాద్ మైత్రి హాస్పిటల్ చైర్మెన్ డా.కె.శ్రవణ్ కుమార్ అన్నారు.సార్వత్రిక ఎన్నికలలో అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే సంకల్పంతో తమ ఆసుపత్రిలో ఈ నెల 13 వ తేదీన ( సోమవారం) ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్లు తమ పోలింగ్ బుత్‌లో ఓటు వేసి, వేలి పై పెట్టిన సిరా చుక్కను చూపించి వికారాబాద్ ఎంఆర్‌పి పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న తమ ఆసుపత్రిలో ఉచిత కన్సల్టేషన్ తో వైద్యం చేయించుకోవచ్చునని తెలిపారు.డాక్టర్ సలహా మేరకు రక్త పరీక్షలు (సిబిపి,ఆర్ బి ఎస్)కూడా ఉచితం గా చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటు ఉన్న అందరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును మన యొక్క బాధ్యతగా పరిగణించాలని పేర్కొన్నారు.13వ తేదీన ఎలాంటి పరిస్థితులలో ఓటు వృధా కాకుండా చూసుకునే బాధ్యత ప్రతి పౌరుని పై ఉందన్నారు.ఆ రోజున విహార యాత్రలకు,దూర ప్రాంతంలో దైవ దర్శనాలకు,వినోద కార్యకలాపాల కు వెళ్లకుండా మన ఇంట్లో పండుగలా భావించి ఇంటి వద్దనే ఉండి,ఓటు హక్కును వినియో గించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.అలాగే అవసరమైన వారు తాము ఇస్తున్న ఉచిత వైద్య సౌకర్యాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తధ్యం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి



మర్పల్లి ఏజన్యూస్( మే11)సారత్రిక ఎన్నికలలో చేవేళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం పొందడం ఖాయమనీ వికారాబాద్ జిల్లా బ్లాక2కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి పేర్కోన్నారు.మర్పల్లి మండల కేంధ్రంలొ ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓ వైపు అభివృద్ధి,మరో వైపు సంక్షేమంతొ తెలంగాణా రాష్ట్రం పరుభివృద్ధిని సాధిస్తుందనీ ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని బ్లాక్ పరిధిలోని నాలుగు మండలాల అధ్యక్షులు,ఎర్పల్లి,మోమిన్‌పేట్, బంట్వారం, కోట్‌పల్లి మండలాల అధ్యక్షుల సహాయసహాకారాలతో పటు,విరాబాద్ నియేజకవర్గ నాయకులుల, కార్యకర్థల సహాకారాలతో బ్లాక్ పరిధిలో సుమారు 15 వేల పై చిలుకు మెజార్టీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందనీ ఆయన ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధ్వరయంలో గత వారం రోజులనుండి నియేజకవర్గంలని ప్రతి గ్రామంలో ఇంటిటంటి ప్రచారం చేశారు.

ఈసందర్భంగా ఆయనా మాట్లాడుతూకాంగ్రెస్ పార్గీ అంటేనూ ఓ వైపు సంక్షేమం ,మరో వైపు అభివృద్ధిఅని వారు చాటి చెప్పారు.స్పీకర్ ఆదేశాలతో నియేజకవర్గంలోని ప్రతి మండలంలోనిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు కార్యకర్తల సహాయ సహాకారాలతో పార్టీ విజయానికి కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చేవేళ్ళ పార్యమెంట్ అభ్యర్థీ జి.రంజిత్‌రెడ్డి పేదల పెన్నిదనీ స్పీకర్,ఎంపీ మన వాళ్ళుతే జిలాఅభివృద్ధితో పాటు సంక్షేమంతో అభివృద్ధి సాధిస్తుందని.ఆయనా ధీమావ్యక్తం చేశారు.

# జనసభకి తరలిన బిజెపి శ్రేణులు



జానసభ కి వెళ్తున్న బీజేపీ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 11)ఃవికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా బిజెపి కేంద్ర నాయకులు అమిత్ షా జనసభ కార్యక్రమానికి కుల్కచర్ల మండలం నుండి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ... కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు. చేవెళ్ల పార్లమెంటులో కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఘనపూర్ వెంకటయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, జిల్లా నాయకులు అంజిలయ్య, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, నాయకులు సంగెం శ్రీనివాస్, రాంచంద్రయ్య, భీమయ్య, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# కారు దిగి హస్తం గూటికి

# మాజీ సర్పంచ్ పద్మ శ్రీనివాస్



కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

దోమ, మేజర్‌న్యూస్ (మే 11)ః బాసుపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయినటువంటి టి. అనంతయ్యఆధ్వర్యంలో బాసుపల్లి బిఆర్ఏస్ మాజీ సర్పంచ్ పద్మాశ్రీనివాస్ మరియు తన అనుచరులు టీ.రాజు, పి.జంగమ్మ, ఎస్. యాదగిరి, పిచిన్న జంగయ్య, జి .అంజిలయ్య, పి.శ్రీనివాస్, పి.భాస్కర్, ఏ.నర్సింలు సహా పలువురు బి ఆర్ ఏస్ నాయకులు పరిగి శాసనసభ్యులు డా,, టీ.రామ్మోహన్ రెడ్డిసమక్షంలో కాంగ్రెస్ పార్టీకండువాకప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులైన జి. అశోక్, జి,రాజు ఏ.యాదగిరి, యం. కృష్ణయ్య, జె. నర్సింలు, సతీష్.నవీన్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఫర్టిలైజర్స్ షాప్ దగ్ధం

- లబోదిబోమంటున్న యజమాని మధుసూదన్ రెడ్డి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 11)ః షార్ట్ సర్క్యూట్ తో కోటి రూపాయల ఆస్తి నష్టం కలిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆ యజమాని మధుసూదన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి వికారాబాద్ పట్టణం లోని ఫర్టిలైజర్ దుకాణం లో షార్ట్ షార్కుట్ ద్వారా అగ్ని ప్రమాదం సంబవించి దాదాపుగా కోటి రూపాయల సీడ్స్ - ఫర్టిలైజర్స్ ధ్వంసం అయినట్లు ధనలక్ష్మి సీడ్స్ - ఫర్టిలైజర్స్ దుకాణం యజమాని మధుసూధన్ రెడ్డి తెలిపినారు. ఇట్టి వివరలలోకి వెళ్లగా వికారాబాద్ పట్టణం లోని కొత్త గంజ్ పరిధిలో మధుసూధన్ రెడ్డి కి సంబందించిన ధనలక్ష్మి సీడ్స్ - ఫర్టిలైజర్ ఉండగా అందులో రైతులకు అమ్మడం కొరకు తీసుకోని వచ్చిన దాదాపుగా ఒక కోటి విలువైన సీడ్స్ - ఫర్టిలైజార్స్ షర్ట్ షార్కుట్ ద్వారా కాలిపోయినాయి అని బాధితుడు తెలిపారు. ఫర్టిలైజర్స్ పెట్రో కెమికల్స్ కావడం వలన ఇట్టి విషయం లో ఫైర్ అధికారులకు సంప్రదించిన ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని, ఇట్టి విషయం పైన వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు తెలిపారు.

# వీధినాటకానికి విరాళాలు



దోమ, మేజర్ న్యూస్ (మే 11)ః మోత్కూరు గ్రామంలో శ్రీ వేంకటేశ్వర మహత్యము వీధి నాటకానికి మాజీ శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి 10,000 రూపాయాల ఆర్థిక సాయం వైస్ ఎంపిపి మల్లేశం ద్వారా అందించడం జరిగింది. అదేవిధంగా వైస్ ఎంపిపి గుర్మిట్కల మల్లేశం 5000 రూ లు మాజీ సర్పంచ్ కరణం నాగేశ్వర్ రావు 5000 రూ లు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ రావ్,సుధాకర్ రెడ్డి,మడుగు పాండు,కరుకొండ యాదయ్య, రవీందర్ గౌడ్ నాటకోపాధ్యాయుడు కృష్ణయ్య,లక్షమయ్య పాల్గొన్నారు.

# బంట్వారంలో బిఆర్ఎస్‌కి బిగ్ షాక్

## బిజెపిలో చేరిన మాజీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



బీజేపిలో చేరుతున్న శ్రీకాంత్‌రెడ్డి

బంట్వారం, మేజర్ న్యూస్ (మే 11)ః

బంటారం మండల టిఆర్ఎస్ నాయకుడు మాజీ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి వికారాబాద్ నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్లనందు ఆధ్వర్యంలో బీజేపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ నన్ను గుర్తించి రెండుసార్లు అధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించి ఈరోజు స్థాయికి తెచ్చింది. కానీ పార్టీ మారడం కొంచెం బాధగానే ఉంది అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి నరేంద్ర మోడీ పరిపాలన దేశానికి ఇంకా ముందు ముందు చాలా అవసరం ఆయన ముందుచూపు కలిగిన నాయకుడు దేశ రక్షణ గురించి ఆయన సేవలు చాలా అవసరం అందుకే అలాంటినాయకుడు పరిపాలన ఆకర్షితులై బీజేపి పార్టీలోకి చేరడం జరుగుతుందన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు నావంతు ఖుషి చేస్తానని అన్నారు. ఆయనతో పాటు కొత్తపల్లి చంద్రశేఖర్, కొల్లం నరసింహారెడ్డి, గ్రామ యువకులు బీజేపిలో చేరారు.

# నరేంద్ర మోదీనే మరోసారి ప్రధాని కాబోతున్నారు :తోకల శ్రీనివాస్‌రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 10) : భారతదేశ ప్రధాన మంత్రిగా బీజేపీ ఆద్వర్యంలో నరేంద్రమోదీ మరోసారి కాబోతున్నారని భారతీయ జనతాపార్టీ నాయకులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నిల ప్రచారంలో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్ర, ముచ్చింతల్ గ్రామాల్లో చేవెళ్ల పార్లమెంటు అభ్యర్ధి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దత్తుగా ఎన్నిల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతు... దేశప్రగతికి బీజేపీ నరేంద్రమోదీనే కావాలని దేశవ్యాప్తంగా ప్రజలంత ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకు జూన్ 4న ఫలితాలు వస్తాయన్నారు. భారతీయ జనతాపార్టీ ఆద్వర్యంలో ఎన్‌డీఏ 410 స్థానాల్లో విజయం సాదించబోతుంది అందులో చేవెళ్ల మొదటి స్థానంలో వుండబోతుందన్నారు. కేంద్ర పథకాలు ఈరోజు ప్రతీకుంటుంబానికి అందుతున్నాయి అందుకు గత ఐదు ఎళ్లుగా బియ్యమిస్తుంది ఎవరంటే ప్రజలే మోదీ ఇస్తున్నారన్నారు. భారతదేశం సురక్షితంగా వుండాలంటే నరేంద్రమోదీనే ప్రధానిగా వుండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు ప్రధాని మోఓదీపై బీజేపీపై అనవసమైన ఆరోపణలు చేస్తున్నారు. దేశప్రజలు గమనిస్తున్నారు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరోసారి భంగపాటు తప్పదన్నారు. అందరు కమలంపువ్వు గుర్తుపై ఓటేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భరీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ బీజేపీ అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, జిల్లా బీజేపీ కార్యదర్శి చంద్రయ్య, తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపికి ఓటు వేయండి

### గడపగడపకు శ్రీరామ కాలనీలో బిజెపి నాయకుల ప్రచారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 11):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో బిజెపికి ఓటు వేయాలని 20వ వార్డు బిజెపి నాయకులు గడపగడపకు తిరిగి ప్రచారం చేశారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల బిజెపి అభ్యర్ధి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా శుక్రవారం బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ హరికృష్ణ నేత ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. భరతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రీరామ కాలనీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### బ్యాండ్ బాజాతో చివరి రోజు కాంగ్రెస్ నాయకుల ప్రచారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 11):అందరి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్.చివరి రోజు లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో చేవెళ్ల ఎంపీ గడ్డం రజ్జిద్ రెడ్డికి మద్దతుగా 18 వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ,రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవి కుమార్, నవీన్ గౌడ్, బాబులతో కలిసి శనివారం బ్యాండ్ బాజాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం జల్ పల్లి మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా మరల ప్రజలను ఓట్లు అడుగుతున్న బిఆర్ఎస్ నాయకులకు ఓటుతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కె శ్రీకాంత్, బాలాజీ,మనోజ్ రెడ్డి,నరసింహ, మల్లికార్జున్, శాంతమ్మ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా కాంగ్రెస్ పార్టీతోనే వున్నారు తేరుపల్లి రమేష్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 11) : చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి రంజీత్‌రెడ్డికి మద్దత్తుగా శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్ర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేరుపల్లి రమేష్ ఆద్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు... చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్ధి రంజీత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం నియోజక వర్గంలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీతోనే వున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రజలకు ఆరు గ్యారంటీలతో మంచి లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. చేవెళ్ల పార్లీమెంటులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధికి ప్రజలు భారీ మెజార్టీని ఇవ్వబోతున్నారన్నారు. దేశాభివృద్ధి తారతమ్యం లేకుండా సామాజిక న్యాయం జరగాలంటే దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభూత్వమే రావాలి అందుకు బీజేపీని మోడీని ఓడించడానికి ప్రజలు సంకల్పం తీసుకున్నారన్నారు. అందరు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని అన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి

### ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 11):చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించాలని ప్రజలను కోరారు బిఆర్ఎస్ 18వ వార్డు ఇన్చార్జి గుండు నర్సింగ్. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో బిఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే జరుగుతుందని అన్నారు. ప్రజలు గ్రహించి బిఆర్ఎస్ కు ఓటు వేసి చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు.

# శంకర్ పల్లిలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### బిజెపిలో చేరిన శంకర్ పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి



శంకర్ పల్లి మేజర్ న్యూస్(మే 11) శంకర్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం ఆయన బిజెపి పార్టీలో చేరారు. ఎన్నికలు రెండు రోజులు మిగిలి ఉండగా ఒక్కసారిగా ఆయన బిజెపిలో చేరడంతో బి ఆర్ ఎస్ పార్టీకి షాక్ తగిలినట్టు అయింది. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో వికారాబాద్ లో జరిగిన బిజెపి అగ్ర నేతల సమావేశం అనంతరం ఆయన బిజెపి పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటుగా చందిప్ప ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు దండు రామ్మోహన్ లు సైతం బిజెపి లో చేరారు. అయితే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ఆయన తీవ్రంగా శ్రమించారు. ఉన్నట్టుండి బిజెపిలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీకి మండలంలో పెద్ద దెబ్బ అని చెప్పవచ్చు. టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్న కొందరి వ్యవహార శైలి నచ్చకనే బిజెపిలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్ , మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్, మున్సిపల్ ఇంచార్జ వాసుదేవ్, శంకర్పల్లి ఇన్చార్జి నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రామ్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, రాజు, మల్లేష్, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీసీ నాయకుడిని గెలిపించండి

### ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 11):బీసీ ముద్దుబిడ్డ చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు జల్ పల్లి మున్సిపాలిటీ 19 వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్. లోక్ సభ ఎన్నికలలో భాగంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా శ్రీరామ కాలనీ 19వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు కౌన్సిలర్ పల్లపు శంకర్.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జల్ పల్లి మున్సిపాలిటీలో మంత్రిగా, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసేది ఏమీ లేదని రాబోయే రోజులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి పథకాలు ఇవ్వబోతున్నారు. మాయమాటలు చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటుతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి, కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అగుమార్ మారుతి, బిఆర్ఎస్ మహిళల నాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామరాజ్యం కోసం బిజెపికి ఓటు వేయండి

### మామిడిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 10):రామరాజ్యం కోసం బిజెపికి ఓటు వేయాలని ప్రజలను కోరారు మామిడిపల్లి మాజీ కౌన్సిలర్ ఈరంకి వేణుగౌడ్. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వేణు గౌడ్ మాట్లాడుతూ.దేశంలో రామరాజ్యం రావాలంటే మరోసారి కేంద్రంలో మోదీ ప్రధానమంత్రి కావాలని అన్నారు.బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి మరోసారి దేశంలో మోదీని ప్రధానమంత్రి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి,బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పు పార్లమెంట్ ఎన్నికల్లో చేయకండి

- ఢిల్లీ పార్టీలతో ఈ ప్రాంతం అభివృద్ధి జరగదు
- తెలంగాణ ఉనికి ఆత్మగౌరవం కాపాడుకోవాలి
- ఆంధ్ర నాయకుల పెత్తనం తెలంగాణలో ఎందుకు
- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం
- చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి
- బహుజన నాయకులు దేవనోనిగూడ వెంకటయ్య



పూడూరు మేజర్ న్యూస్ (మే 11)ః చేవెళ్ల పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బహుజన నాయకులు దేవనోని గూడ వెంకటయ్య ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పును పార్లమెంట్ ఎన్నికల్లో చేయకూడదని ప్రజలకు సూచించారు. అక్కడక్కడ నాయకులు వారి స్వలాభం కోసం పార్టీలు మారితే ప్రజలంతా గులాబీ గూటిలోనే ఉన్నారని తెలిపారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు కార్పొరేట్ స్థాయి రాజకీయాలతో పేదలకు న్యాయం జరగదని తెలిపారు. బీసీ సామాజిక వర్గానికి న్యాయం జరగాలంటే ఢిల్లీకి కాసాని జ్ఞానేశ్వర్ ను పంపాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. నాడు ఆంధ్ర పాలకుల కొట్లాడి సాధించిన తెలంగాణ కొంతమంది చేతిలో నలిగిపోతుందని మండిపడ్డారు ఢిల్లీ పార్టీల నాయకులతో ఇక్కడ న్యాయం జరగదని సూచించారు. ఢిల్లీ నాయకులతో తెలంగాణ ఉనికిని ఆత్మగౌరవాన్ని కోల్పోతుందని తెలిపారు. తెలంగాణ గొంతును నొక్కి అమరవీరుల త్యాగాలను మర్చిపోతున్నారని గుర్తు చేశారు. మన రాష్ట్రం మీద పక్క రాష్ట్రం వాళ్ల పెత్తనం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పార్టీ తెలంగాణ కోసం పాటుపడలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ తోనే సాధ్యమని అన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# రాష్ట్రంలో బీజేపీ ఓటమి కోసమే కాంగ్రెస్‌కు మద్దతు

- ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపంచండి
- సిపిఎం మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 11)ః
పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్రం లో బీజేపీ ఓటమి కోసమే కాంగ్రెస్ పార్టీ కి సిపిఎం పార్టీ మద్దతు నిచ్చిందని,అందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని గెలిపంచాలని సిపిఎం మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం విమర్శించారు. శామీర్ పేట లోనీ ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో బిజెపి ఓటమి కోసమే కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నామన్నారు. మోడీ మాటలు చూస్తుంటే ఆత్మరక్షణలో పడినట్టు అనిపిస్తుందన్నారు. 400 ఎంపీ సీట్లు వస్తాయన్న బిజెపి ఆశలు అడియాశలే అన్నారు. ఉత్తర భారత్ లో బిజెపికి ప్రతికూల పరిస్థితులు ఉన్నాయన్నారు. గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్ లాంటి రాష్ట్రాల్లో ఓటింగ్ శాతం తగ్గటమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇండియా కూటమిలో ఉన్న వారు దేశ ద్రోహులు అని మోడీ మాట్లాడటం సరికాదన్నారు. బిజెపికి దేశభక్తి గురించి మాట్లాడే అర్హత లేదనీ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బిజెపి పాత్ర శూన్యమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడింది, త్యాగాలు చేసింది కమ్యూనిస్టులు, కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. బిజెపి ఆదాని, అంబానీ ఆస్తులు పెంచుతూ పేదల ఆస్తులు తగ్గించిందన్నారు. బిజెపి ఎలక్ట్రోల్ బాండ్ల రూపంలో అవినీతి ని చట్టబద్ధం చేసిందనీ, మొత్తం ఎలక్ట్రోల్ బాండ్లలో సగం అంటే రూ. 8 వేల కోట్లు కేవలం బిజెపికే అందాయన్నారు. ఈడి, సిబిఐ, ఐటి సంస్థలను దుర్వినియోగం చేస్తూ, వివిధ పార్టీల్లో ఉన్న అవినీతిపరులను తమ పార్టీలో చేర్పించుకోవడం ద్వారా బిజెపి పెద్ద అవినీతి పార్టీగా మారిందనీ విమర్శించారు. బిజెపికి ఈ మూడు దశల్లో వచ్చిన ప్రతికూల వాతావరణం మల్కాజ్గిరి లో కూడా ఉంటుందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ ప్రతిపాదించిన ఐటిఐఆర్ ప్రాజెక్టును రద్దు చేయడం ద్వారా జిల్లాలో ఉపాధి కల్పించకుండా ప్రజలకి బిజెపి ద్రోహం చేసింద నీ దుయ్యబట్టారు. ఎం.ఎం.టి.ఎస్, రెండోదశ పనులు, ఉప్పల్ నుండి నారపల్లి రహదారి పనులను పూర్తి చేయలేదన్నారు. ఆర్కే పురం లో 4 లైన్ల ఆర్ఓబి పనులు చేపట్టలేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ కు, బిజెపికి మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని అన్నారు. బిజెపి తాను చేసిన పనులపై కాకుండా విద్వేషాలపై ఆధారపడిందన్నారు.సిపిఎం పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి కోమటి రవి మాట్లాడుతూ...కాంగ్రెస్ గెలుపు కోసం తాము ఉప్పల్, మల్కాజిగిరి, కంటోన్మెంట్, ఎల్బీ నగర్, కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్ నియోజవర్గాల్లో విస్తృత ప్రచారం చేసినట్టు తెలిపారు. ఇందులో ముఖ్యంగా, ఇంటింటి ప్రచారం, కార్నర్ మీటింగ్స్, బైక్ ర్యాలీలు నిర్వహించినట్టు తెలియజేశారు. బిజెపిని ఓడించడానికి తాము కంకణం కట్టుకున్నామని సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఓటమి భయంతోనే బిజెపి రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నట్టు తెలిపారు. సునీతను గెలిపించాలి,ఈటెల ను, రాగిడిని ఓడించాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.చంద్రశేఖర్ ఎం.వినోద,ఎర్ర అశోక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, ఎం. నరేష్, సిపిఎం షామీర్పేట్ మండల కార్యదర్శి కిష్టప్ప, నాయకులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో కాంగ్రెస్ పార్టీ భారీ బైక్ ర్యాలి

- సునీత మహేందర్ రెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపిస్తాం
- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి





మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 11)ః
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు తుంగతుర్తి రవి ఆద్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా శనివారం సుమారుగా 800 ద్విచక్ర వాహణాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించా రు. చెంగిచెర్ల క్రాస్ రోడ్డులో ప్రారంభమైన బైక్ ర్యాలీ పీర్జాదిగూడలోని పలు డివిజన్లలో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజి శాసనసభ్యుడు మలిపెద్ది సుధీర్ రెడ్డి, నగర డిప్యూటీమేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి పాల్గొని బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభయహస్తం, ఆరుగ్యారెంటీల హామీలు ప్రజల్లో ఆదరణ పొందుతున్నాయని, అన్నివర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుందని అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తుందని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దర్గ దయాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత బధ్రునాయక్, కార్పోరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ కాంగ్రెస్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత ర్యాండమైజేషన్ సక్సెస్

- 2,425 పోలింగ్ కేంద్రాలకు ప్రెసిడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓ.పి.ఓ ల కేటాయింపు
- ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్: ప్రియాంక శుక్లా, జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 11)ః మల్కాజిగిరి పార్లమెంట్ నియో జకవర్గ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి సంబంది ంచిన మూడవ విడత ర్యాండమై జేషన్ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు డాక్టర్: ఎం.ఎస్ ప్రియాంక శుక్లా, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్‌ల పర్యవేక్షణలో నిర్వహించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ఎన్.ఐ.సి హాల్ లో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియో జకవర్గానికి సంబందించిన ఎన్నికలను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా, ఎన్.ఐ.సి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ, అన్ లైన్‌లో పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి, ఉప్పల్ నియోజకవర్గాలకు సంబంధించిన మొత్తం 2,425 పోలింగ్ కేంద్రాలను (మూడవ విడత) ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ ఐదు నియోజక వర్గాలకు గాను 2,860 టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ 2,425 పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపీఓ లను కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఈఓ విజయ కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జనసభకు అమిత్ షా రాకతో వార్ వన్ సైడ్ అయిపోయింది

- కొండా గెలుపును ఎవరు ఆపలేరు
- మహజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ
- అమిత్ షాను కలిసిన ఆనంద్ మాదిగ



వికారాబాద్,మేజర్‌న్యూస్(మే11)ఃవికారాబాద్‌లో శనివారం జరిగిన వికారాబాద్ జన సభకు భారీగా జనాలు తరలి రావడంతో చేవెళ్ల పార్లమెంట్ బరిలోఉన్న భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు నల్లేరు నడకల అయిందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ అన్నారు.శనివారం వికారాబాద్ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర హోం మంత్రి అమిత్ షాను ఆయన హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా గెలుపు పక్క అని మిగతా అభ్యర్థులైన కాంగ్రెస్, బిఆర్ఎస్ వారి అడ్రస్ గల్లంతు పక్కా.. అని తెలిపారు.దేశ హోం మినిస్టర్ ను కలవడం సంతోషకరమని మరొకసారి కూడా మాదిగల సమస్యపై పరిష్కారం జరుగుతదని హామీ ఇచ్చినందుకు అమిత్ షాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 11):
కొడంగల్ మండలంలోని ఖాజఅహ్మద్‌పల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు కాశప్ప, మాజీ ఉప సర్పంచ్ సాయిలు, హన్మయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం కొడంగల్‌లో కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరగా కండువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ధూమ్ ధంగా జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర

### ● సభకు హాజరైన ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డిలు



ఆకట్టుకున్న జన జాతర సభ

తాండూరు మేజర్ న్యూస్ (మే 11)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణములో శనివారం నాడు జరిగిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభ ధూమ్ ధం గా జరిగింది ఈ జనజాతర సభ ను పట్టణ సమీపంలోని వీలియమున్ పాటశాల గ్రౌండ్ లో నిర్వహించారు ఈ సభకు తాండూరు సెగ్మెంట్ తో పాటు జిల్లాలోని కొడంగల్, వికారాబాద్, పరిగి, ప్రాంతాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు విలియము న్ పాటశాల ప్రాంతం అంతా కాంగ్రెస్ పార్టీ మయమైనది కళాకారుల ప్రదర్శనలు నృత్యాలతో సభ ప్రాంతం దద్దరిల్లిపోయి ంది ఈ జనజాతర సభ కు కాంగ్రెస్ పార్టీ కి చెందిన జాతీయ స్థాయి నాయకు రాలు ఇన ప్రియాంక గాంధీ, రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్ తొ పాటు తాండూరు, పరిగి ఎమ్మెల్యే లు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు బిజెపి పార్టీ పై విరుచుకుపడి అదరగొట్టే స్పీచ్ లు ఇవ్వడంతో ప్రజలు కేరింతలు కొట్టారు బిజెపి పార్టీ నీ బొంద పెట్టీ కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలని వారు పేర్కొన్నారు.

## చేవెళ్ల ప్రజలు కాంగ్రెస్ కు ఓటేయండి

### ● చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 11)ః రేపు జరిగే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆశీర్వదించి తనను గెలిపించాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి దీనికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... చేవెళ్ల ప్రజలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే వ్యక్తి అయినా తనకు ఓటు వేసి గెలిపించా లని కోరారు.సమస్యల కోసం కలిసేందుకు వెళ్తే అపాయింట్మెంట్ అడిగే బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అవసరమా అని అన్నారు. గత 25 రోజులుగా తన గెలుపు కోసం తన ప్రచారంలో భాగమైన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ వస్తేనే దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తుందని, దేశంలో కాంగ్రెస్ వస్తే రాష్ట్రానికి అధిక నిధులు వస్తాయన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపి పార్టీని ప్రజలు నమ్మవద్దని సూచించారు. ప్రజలందరూ బ్యాలెట్ లో మూడో నెంబర్‌పై ఉండే చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో పలువురు నాయకులు ఉన్నారు.

## చేవెళ్ల మండలంలో బీఆర్‌ఎస్‌కు బిగ్ షాక్

### ● బీఆర్ఎస్‌ను వీడిన ఎంపీటీసీ, మాజీ ఉపసర్పంచ్, ఏఎంసీ డైరెక్టర్ ● పామెన మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 11) ః పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. చేవెళ్ల మండలం అల్లవాడ ఎంపీటీసీ కావలి సత్యనా రాయణ, పామెన మాజీ ఉపసర్పంచ్ సరళవిజయ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గౌండ్ల యాద య్యతో పాటు నాయకులు మల్లేష్ బీఆర్ఎస్ పార్టీని వీడారు. శనివారం మాజీ సర్పంచ్ దావల్‌గారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్లలోని కాంగ్రె స్ పార్టీ కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ సమంక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్‌రెడ్డిని గెలిపించేందుకు ఓట్లు వేయించాలని సూచించారు. రంజిత్‌రెడ్డి గెలిస్తే ఈ ప్రాంతంలో ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల రమేష్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు ఎర్ర గోపాల్, కరుణాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాజకీయ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయొద్దు

### ● మోడల్ కోడ్‌కు సంబంధించిన సమాచారం ఏదైనా 1950, లేదా సీవిజిల్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు
### ● జిల్లా వ్యాప్తంగా 1148 పోలింగ్ స్టేషన్‌లలో ఓటు వేయనున్న 98,4068 మంది ఓటర్లు
### ● విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే11): ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన శనివారం సాయంత్రం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శనివారం ఆరు గంటలకు ఎన్నికల క్యాంపెయిన్ ముగుస్తుందని లౌడ్ స్పీకర్లు వాహనాలతో ఏ పార్టీ ప్రచారం నిర్వహించవద్దని సూచించారు. ఐదు నుంచి ఆరుగురు వ్యక్తులు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించుకోవచ్చుని తెలిపారు.ఐదు తర్వాత నాన్ ఓటర్లు ఎవరు కూడా ఈ నియోజకవర్గంలో ఉండొద్దని ఆదేశించారు. మోడల్ కోడ్‌కు సంబంధించిన సమాచారం ఏదైనా 1950, లేదా సీవిజిల్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 1148 పోలింగ్ స్టేషన్ ఉన్నాయ ని108 రూట్స్‌గా విభజించి ఈవీఎంను పంపుతామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 1148 పోలింగ్ స్టేషన్‌లలో 98,4068 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనున్నారని వివరించారు. 602పోలింగ్ స్టేషన్లలో లైవ్ వెబ్‌క్యాస్టింగ్‌తో పాటు అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామని



చెప్పారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల కౌటింగ్ చేవెళ్లలో, కొడంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్ మహబూబ్ నగర్‌లో కౌంటింగ్ జరుగుతోందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 7248ఓట్లు నమోదు చేసుకున్నారని 84శాతం ఓటింగ్ నమోదయిందని తెలిపారు. రాజకీయ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్ స్లిప్‌తో పాటు ప్రభుత్వం సూచించిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## బీఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం



కొత్తూరులో బీఆర్ఎస్ ఎన్నిల ప్రచారం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 11): చేవేళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా మండలంలోని కొత్తూర్ గ్రామంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మండల కృష్ణ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టి.రాజు గౌడ్,సాతూరి అశోక్, బుషపోగు నవీన్, శంకర్ చెన్నయ్య, కారకర్ల మహేందర్, దయ్యాల కిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి గడ్డ... బిఆర్ఎస్ అడ్డా...

### ● రాగిడిని అఖండ మెజారిటీతో గెలిపించుకుందాం
### ● బీఆర్ఎస్ పై ప్రజల్లో మరింతగా పెరిగిన అభిమానం
### ● పీర్జాదిగూడ నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి



బైక్ ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 11)ః మల్కాజ్ గిరి గడ్డ బి ఆర్ ఎస్ అడ్డా అని పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకటరెడ్డి, బి ఆర్ ఎస్ నగర అధ్యక్షుడు బండారి రవీందర్‌లు అన్నారు. ఈ మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి అక్ష్మా రెడ్డికి మద్దతుగా పీర్జాదిగూడ కార్పోరేషన్ పరిధిలోశనివారం కార్పొరేషన్ పరిధిలోని వివిధ



[illegible]

[illegible] ఓటు వేసి అత్యదిక మెజారిటీతో రాగిడి లక్ష్మా రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణను కమ్మిన కారు చీకట్లు తొలగి పోయి మళ్లీ వెలుగులు విరజిమ్మాలంటే బీఆర్ఎస్ రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఎంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల. మనోరంజన్ రెడ్డి, మల్లం వెంటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా ఓటు హక్కును సద్వినియోగం చేసకోవాలి

### వినియోగ దారుల సంఘం నియోజకవర్గం ఇంచార్జీ తాళ్ల అంజయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 11): ప్రజాస్వామ్య పరిక్షణ కోసం రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ వినియోగదారుల ఫోరం మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ తాళ్ళ అంజయ్య పేర్కొన్నారు. శనివారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ... ఈ నెల 13న జరిగే లోకసభ ఎన్నికల కోసం ప్రభుత్వం సెలవు దినం పవిత్ర దినంగా భావించాలన్నారు. పవిత్రమైన ఓటును ప్రలోభాలకు గురికాకుండా, స్వచ్చందగా వెళ్లి ఓటు వేయడం ప్రజల చైతన్యానికి నిద ర్శనమన్నారు. స్థానికంగా ఉన్న యువత, యువజన సంఘాల వారు వికలాంగులు,వృద్దులకు సహయ సహకారాలు అందించాలన్నారు. దొంగ ఓట్లు వేసే వారిపై అప్రమత్తంగా ఉంటూ అధికారులకు, మీడియాకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# హోం మంత్రి షాసభకు భారీగా బయలుదేరిన పార్టీ శ్రేణులు

- బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం
- బిజెపి మండల అధ్యక్షులు రాఘవేందర్



సభకు బయలుదేరిన నాయకులు

పూడూరు, మేజర్‌న్యూస్ (మే 11)ః పూడూరు మండల బిజెపి నాయకులు అమిత్ షా సభకు మండల అధ్యక్షులు రాఘవేందర్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారీ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాఘవేందర్ మాట్లాడుతూ.. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేస్తే విజయం మనదేనని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దని తెలిపారు. దేశం కోసం ధర్మం కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఎన్నో కష్టాలు తెచ్చిందని విమర్శించారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిజెపికే పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీశైలం, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, మాణిక్యం, యువ జన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షాను కలిసిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.వివేకానంద రెడ్డి



వికారాబాద్,మేజర్‌న్యూస్ (మే11)ః పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్‌కు విచ్చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను శనివారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.వివేకానంద రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## మొరంగపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న నాయకులు

మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (మే 11)ః చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా మోమిన్ పెట్ మండల పరిధిలోనిమొరంగ పల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య నాయకులు మాణే య్య వెంకటయ్య ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీగా తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఆరు గ్యారెంటీలలొ ఒకటేనా రైతు రుణమాఫీ ఆగస్టు 15 కల్లా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి కి చేతి గుర్తుకు ఓటు చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, నాయకులు శివారెడ్డి, నరసింహ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు, చాకలి ప్రభు, యువజన సంఘాల తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఘట్కేసర్‌లో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించగా మేడ్చల్ శాసనసభ్యుడు చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా మున్సిపాలిటీ పరిధిలో కలియ తిరుగుతూ ప్రధాన కూడలి వరకు సాగింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పలు గుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 11):

## పొన్నాల గ్రామం నుంచి.. కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే,11): బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. శనివారం మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో.. పొన్నాల గ్రామంలోని మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ సుకన్య సత్యనారాయణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రమేష్, వై నాగేశ్వర్, జి నరేందర్, యూత్ అధ్యక్షుడు ఆనంద్, ప్రవీణ్, గ్రామ నాయకులు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముఖ్య కారణం గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిసి పార్టీలో గ్రామస్తులు చేరడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మా గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అభివృద్ధి పరిచే విధంగా తీర్చిదిద్దుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కారు డోర్‌లలో గంజాయి తరలింపు

- ఇద్దరు అరెస్ట్
- రూ.6.5 లక్షల విలువగల గంజాయి స్వాధీనం



ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 11) :
పోలీసుల కళ్ళు కప్పి వినూత్న రీతిలో గంజాయి తరలిస్తున్న ఇద్దరినీ అరెస్టు చేసి రూ.6.5 లక్షల విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఘటన ఘట్ కేసర్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన ప్రకారం... ఘట్ కేసర్‌లోని అవుటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ వద్ద శనివారం ఉదయం ఎక్సైజ్ పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తుండగా ఓ కారు(టీఎస్ 12 ఇయు 0940) అనుమానాస్పద స్థితిలో తప్పించుకునేందుకు యత్నించగా పోలీసులు ఆపి తనిఖీలు జరిపారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా కారు డోర్‌లలో గంజాయిని పెట్టి తరలిస్తున్నట్లు తెలిపారు. దీంతో పనిముట్లతో కారు డోర్లను విప్పి చూడగా రూ.6.5 లక్షల విలువగల గంజాయి దొరికింది. నిందితులు మహ్మద్ సలీం, వెంకట్ బల్లప్పలను ప్రశ్నించగా ఒడిస్సా, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల సరిహద్దుల నుండి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్ తరలించి అమ్ముతున్నట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడి గంజాయి దందా చేస్తున్నట్లు పేర్కొన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

## రంజిత్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు

- కాంగ్రెస్ నాయకులు గనేమోని శ్రీనివాస్



పరిగి పట్టణంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

పరిగి మేజర్ న్యూస్ (మే 11)ః కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు అని పరిగి పట్టణ కాంగ్రెస్ నాయకులు గనేమోని శ్రీనివాస్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పరిగి పట్టణం లోని 11 వ వార్డులో ఎమ్మెల్యే టిఆర్ఆర్ ఆదేశాల మేరకు చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలిస్తే దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యలు తిరుతున్నాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో భాను పటేల్, సాలేటి వెంకట్, జగన్ సెట్, సురేఖ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల శ్రీ రాములవారి కల్యాణ తలంబ్రాల బుకింగ్‌లో తెలంగాణలోనే పరిగి డిపో మొదటి స్థానం

**పరిగి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విశ్వనాథ్ గౌడ్‌కు ఘన సన్మానం**



విశ్వనాథ్ గౌడ్‌ను సన్మానిస్తున్న ఆర్టీసీ ఉన్నతాధికారులు.

పరిగి మేజర్ న్యూస్ (మే 11)ః టిఎస్ ఆర్టీసీ ద్వారా భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణం తలంబ్రాల బుకింగ్‌లో పరిగి డిపో అత్యధికముగా బుకింగ్స్ చేసి తెలంగాణ లోనే మొదటి స్థానంలో నిలిచిందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. అందుకు కృషిచేసిన పరిగి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విశ్వనాథ్ గౌడ్‌ని శనివారం హకింపేట్‌లోని టిఎస్ ఆర్టీసీ ట్రైనింగ్ కళాశాలలో ఆర్టీసీ ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పరిగి డిపో ఎగ్జిక్యూటివ్ విశ్వనాథ్ గౌడ్ మాట్లాడుతూ... తనకు బుకింగ్‌లో సహకరించిన ఉద్యోగులకు మరియు భక్తుల సహాకారంతో మొదటి స్థానం రావడం చాల సంతోషంగా ఉందన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధా పరిమళ, హైదరాబాద్ జోన్ డిప్యూటి సీటిఎం బాబూనాయక్, గ్రేటర్ హైదరాబాద్ జోన్ సిటిఎం మధుసూదన్, రంగారెడ్డి రీజియన్ ఎటిఎం రవీందర్, లాజిస్టిక్ విభాగం అన్నీ డిపోల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం కార్పొరేటర్ ఎంపల్ల అనంతరెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 11)ః మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడలో ఎన్నికల ప్రచారంలో పీర్జాదిగూడ కార్పోరేషన్ 24వ డివిజన్లో కార్పోరేటర్ ఎంపల్ల అనంత రెడ్డి ఆధ్వర్యంలో శనివారం డివిజన్లో పాదయాత్రతో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీనగర అధ్యక్షుడు బండారి రవీందర్లు పాల్గొని కారుగుర్తుకు ఓటు వేసి భారీ మేజారీటీతో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గుర్రం మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, నరెందర్ రెడ్డి, సిద్దుల శ్రీనివాస్,బత్తిని సతీస్ గౌడ్,కృష్ణారెడ్డి, సంగారెడ్డి, మానస, ఇందిర, నాయకులు, కార్యకర్తలు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ బిరెడ్డి స్రవంతి కృష్ణారెడ్డికి మతిభ్రమించింది

## ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 11): ఘట్కేసర్ రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ బిరెడ్డి స్రవంతి కృష్ణారెడ్డికి మతిభ్రమించి వ్యవహరిస్తోందని, నిజ నిజాలు తెలుసుకో కుండా అడ్డగోలుగా ఫిర్యాదు చేయడం తగదని, తీరు మార్చుకోకపోతే తానేంటో చూపిస్తానని ఆ సంఘం డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి హెచ్చరించారు. సహకార సంఘంలో తాను డిఫాల్టర్ అయినట్లు నిరాధారంగాజిల్లా సహకార శాఖ అధికారికి స్రవంతి రెడ్డి ఫిర్యాదు చేయడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ గుంటెడు భూమి లేకున్నా అక్రమ సభ్యత్వంతో సంఘం చైర్మన్‌గా సింగిరెడ్డి రామిరెడ్డి, డైరెక్టర్ గా బిరెడ్డి స్రవంతి రెడ్డి ఎన్నికైనట్లు ఆధారాలతో తాను నిరూపించడంతో తట్టుకోలేక తనపై దుష్ప్రచారం చేస్తున్నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. సహకార సంఘంలో నిబంధనల ప్రకారం రుణం పొందిన తనను నిరాధారాలతో డిఫాల్టర్ అయినట్లు ప్రచారం చేయడంతో పాటు ఫిర్యాదు చేయడం సరికాదన్నారు. కరోనా తర్వాత ఆర్థిక పరిస్థితులతో రెండు కిస్తీలను చెల్లించనంతమాత్రాన డిఫాల్టర్ ఎలా అయ్యానో చూపించాలని డిమాండ్ చేశారు. చైర్మన్ రామ్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకర్ అవినీతిపై ఉన్నతాధి కారులకు తాను చేసిన ఫిర్యాదుకు విచారణ జరుగుతున్న క్రమంలో తనపై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నార ని, పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని, వెంటనే స్రవంతి క్షమాపణ చెప్పాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే.. మా గెలుపు

## ఎంసీపల్లి మండల సిపిఐ కార్యదర్శి రాములు గౌడ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే,11) : కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం సిపిఐ నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మూడు చింతలపల్లి మండల సిపిఐ కార్యదర్శి రాములు గౌడ్ వారి పార్టీ శ్రేణులతో ప్రచారం నిర్వహించారు. శనివారం మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ... పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాడు. సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి మండలానికి సుపరిచితురాలని తెలిపారు. ఆమె గతంలో జెడ్పి చైర్మన్గా ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తారని ఓటర్లకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో.. వాహనాల తనిఖీ

## రూ.18.30 లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీసులు



స్వాధీనం చేసుకున్న రూ. లు

కీసర,మేజర్ న్యూస్(మే,11): వాహనాల తనిఖీల్లో రూ. 18.30 లక్షలు స్వాధీనం చేసుకున్న ఘటన శనివారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కీసరలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. తనిఖీల్లో లెక్కలు చూపని రూ. 18.30 లక్షలు సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ద్విచక్ర వాహనం పై నగదు తరలిస్తున్న సాయికుమార్, కార్తీక్ అనే ఇద్దరి నుంచి నగదు స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు.

# ప్రచారం ముగిసింది... పంపకం మిగిలింది!

## ● ప్రలోభాల పర్వం ఆరంభం ● బయటకు రానున్న నోట్ల కట్టలు ● గెలుపు కోసం అభ్యర్థుల తిప్పలు

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి అన్ని పార్టీలు తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారాలు, బహిరంగ సభలు, రోడ్ షోలు నిర్వహించాయి. రాష్ట్ర స్థాయి నేతలు తమ అభ్యర్థుల ప్రచారానికి వచ్చి వెళ్లారు. తమ అభ్యర్థుల గెలుపు కోసం ఎవరి పంథాలో వారు వినూత్న శైలిలో ప్రజల చెవులకు చిల్లులు పడేలా ప్రచారం హోరెత్తించారు. ఇక శనివారం సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి తెరపడింది. ఎన్నికలకు 48 గంటల ముందు ప్రచారాలకు స్వస్తి పలికారు. ఇక మిగిలిన సమయం ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం తాయిళాలతో ప్రలోభాల పర్వం ఆరంభమయ్యింది.



మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 11) : మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అధికార, విపక్ష, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీలో నిలిచారు. మల్కాజ్ గిరి నియోజకవర్గంలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో క్యాడర్‌ను ఏర్పాటు చేసుకున్నా రు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రచారాలకు భారీగా జన సమీకరణ చేసి హంగూ, ఆర్భాటాలు నిర్వహించారు. అభ్యర్థులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ తమ గెలుపు కోసం పావులు కదుపుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నామినేషన్ దాఖలు, ఉపసంహరణలు అనంతరం బరిలో కొనసాగే అభ్యర్థుల జాబితాతో ఆయా నియోజకవర్గాల్లో అంతా హడావుడి కొనసాగింది. స్టార్ క్యాంపెయినర్లు, రాష్ట్ర నాయకులు తమ అభ్యర్థుల గెలుపు కోసం మేడ్చల్ నియోజకవర్గంలో ప్రచారం భారీగా నిర్వహించారు. తమ అభ్యర్థి బలాబలాలు, ప్రత్యర్థుల బలహీనతలు ప్రజల ముందు వెల్లబుచ్చారు. నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రచార రథాలు ఆయా ప్రాంతాల్లో మైకలతో హోరెత్తించాయి. ఎన్నికల నిబంధనల ప్రకారం శనివారం సాయంత్రం 5 గంటలకు తెర పడనుండటంతో ఇక మైక్లు మూగనోము పట్టాయి. ప్రచార సమయం ముగియడంతో ఓటరు ప్రలోభాల పర్వం ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆయా పార్టీలు తమ అభ్యర్థుల గెలుపు కోసం ఓటరుకు తాయిలాలు చూపిస్తున్నాయి. కొందరు నగదు, మరికొందరు నగదు, మద్యం, మరికొందరు బంగారం వంటి తాయిలాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ముందుకు వెళ్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఓ అభ్యర్థి మొదట విడతలో కొంత నగదు పంచితే ప్రత్యర్థి అంతకంటే కొంత నగదు ఎక్కువ ఇచ్చి ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా చూస్తున్నట్లు కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు గుసగుసలాడుతున్నారు. ఓ పార్టీ అభ్యర్థి కుల సంఘాల నేతలతో గంపగుత్తగా ఓట్లను తమకే వేయించుకునేలా ప్రమాణాలు సైతం చేయించుకుంటుం డగా మరికొందరు కుటుంబాలు కుటుంబాలుగా తమ ఓట్లన్ని మీకే వేస్తామని భారీ మొత్తంలో నగదు ఆఫర్ చేయడంతో ఇప్పటికే అప్పజెప్పినట్లు చర్చించుకుంటున్నారు. ఇక కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల ఫోన్ పే, గూగుల్ పే నెంబర్లు ఆయా పార్టీల అభ్యర్థులు సేకరించుకు వెళ్లినట్లు సమాచారం. మరికొన్ని ప్రాంతాల్లో అభ్యర్థుల అనుచరులు, వారు నమ్మే నాయకులను ఒక టీంగా ఏర్పాటు చేసుకొని వారితో ఓటుకు నోటు పంచుతున్నారని ఓటర్లు చర్చించుకోవడం కొసమెరుపు.



# గెలుపుపై ఎవరి ధీమా వారిదే...

## ● ఆరు పథకాలే గెలిపిస్తాయి : కాంగ్రెస్ ● ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుంది : బీఆర్ఎస్ ● మోడీ చరిష్మాతో విజయం ఖాయం : బీజేపీ

పోలింగ్ గడువు సమీపిస్తున్న కొద్ది ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఇప్పటివరకు ప్రచారాలతో హోరెత్తించిన రాజకీయ పార్టీలు పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో తమ ప్రచారాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ బూతుకు ఒకరి చొప్పున ఇన్చార్జీలను నియమించి ఓటర్లు పోలింగ్ బూత్కు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రచార సరళి ఇలా ఉండగా ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే శాసనసభ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న తమ పథకాలే పార్లమెంటు ఎన్నికల్లో తమకు విజయాన్ని అందిస్తాయని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది.

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 11) :ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వారికి జీరో బిల్లు, రూ.10లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి హామీలను చెప్పిన విధంగా అమలు చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన రైతుబంధు పథకాన్ని కూడా పంపిణీ పూర్తి చేశామని కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళింది. ఒకవైపు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే పాలనలో సంస్కరణలు తీసుకొస్తున్నామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తన పది సంవత్సరాల పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఎప్పుడు ఒకటో తారీఖున జీతాలు ఇచ్చిన పాపాన పోలేదని కాంగ్రెస్ నాయకులుఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రతినెల ఒకటో తారీఖున వేతనాలు బ్యాంకుల్లో జమ చేస్తున్నామని ఇది వాస్తవం కాదా అని కాంగ్రెస్ తన ప్రచారంలో చెబుతూ వస్తోంది. ప్రతినెల ఒకటో తారీకునే వేతనాలు వేయడం వల్ల తమ ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని వారి ఓటు అంతా తనకే పడతాయని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది. అధికారంలోకి వచ్చిన సమయంలోనే వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖలో పలు ఉద్యోగాలను భర్తీ చేశామని ఈ అంశం తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని కాంగ్రెస్ అభ్యర్థులు భావిస్తున్నారు. తమ పదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను విస్తృత ప్రచారం చేస్తూ ఎన్నికల్లో లబ్ది పొందాలని బిఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా విద్యుత్ పోలేదని ఇప్పుడు విద్యుత్ సరఫరా సక్రమంగా జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కేసీఆర్ తన హయాంలో రైతుబంధు డబ్బులను సీజన్ల వారిగా నేరుగా రైతుల అకౌంట్లో జమ చేసేవాడని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పి రైతుబంధును సక్రమంగా అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దీన్ని అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తున్నారు. హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అవడం తమకు కలిసొచ్చే అంశమని బీఆర్ఎస్ నాయకులు ఆశాభావంతో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో తమకు జరుగుతున్న రైతులు, అన్యాయాలపై నిరుద్యోగులు, విద్యావంతులు, ఇలా అన్ని వర్గాల ప్రజలు తమ ముందు గోడు వెల్లబోసుకుంటుంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ వర్గాల ప్రజలంతా బీఆర్ఎస్ కు ఓటేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉందని బీఆర్ఎస్ అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ నాయకులు మాత్రం మోడీ చరిష్మాతోనే విజయం సాధిస్తామన్న ధీమాతో ఉన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇప్పటికే బీజేపీ అగ్రనాయకులు విస్తృత ప్రచారం చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దేశ భద్రత కోసం మరోసారి ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీజేపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. మోడీ ప్రధానిగా కావాలంటే ఆ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మోడీ సమర్థవంతమైన నాయకత్వ లక్షణాల వల్లే భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయని కాంగ్రెస్ తన హయాంలో దేశానికి స్థిరపాలనను అందించలేదని బీజేపీ ప్రచారం చేస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒకటేనని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేసింది. మోడీ చరిష్మా తోనే తాము సులభంగా గెలుస్తామని బీజేపీ అభ్యర్థులు నమ్మకంతో ఉన్నారు. ఏది ఏమైనా మరో రెండు రోజుల్లో జరుగునున్న ఎన్నికల్లో ఓటర్లు ఎవరిని ఆదరిస్తారు అన్నది వేచి చూడాల్సి ఉంది.

